విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 21, నవంబర్ 2024

నియోజకవర్గ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : శ్రీశైలం నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కారించాలని అమరావతిలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుని శ్రీశైలం నియోజ కవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కలిసి శ్రీశైలం నియోజ కవర్గంనకు సంబంధించి పలు అంశాలపై విన్నవించారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారం చేస్తానని సీఎం తెలిపారన్నారు.

రుద్ర కోటేశ్వరుడిని దర్శించుకున్న నంద్యాల జడ్జి

విశాలాంధ్ర - వెలుగోడు : ఆత్మకూరు రహదారిలో నల్ల కాల్వ గ్రామం నుంచి 15 కిలోమీటర్ల దూరంలో నల్లమల్ల అడవిలో వెలసిన ప్రముఖ శైవ క్షేత్రమైన రుద్ర కోటేశ్వర స్వామిని బుధవారము నంద్యాల జడ్జి ఆదినారాయణ దర్శించుకున్నారు. జడ్జికి ఆలయ మర్యాదలతో పూజా రులు స్వాగతం పలికారు. జడ్జి చేత ప్రత్యేక పూజలను చేయించారు.

దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని నగళ్ళపాడు గ్రామ సమీపంలో గల క్రైస్తవ అనాధ వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ చేసారు.బుధవారం వైసీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ బాబులాల్ జన్మదినం సందర్భంగా వైసీపీ నాయకులు చక్రం బీడీ షబ్బీర్ అహమ్మద్,వైసీపీ మండల ఉపాధ్యక్షుడు ముల్లా ఖాదర్భాషా,యువజన విభాగం అధ్యక్షుడు పెయింటర్ షరీఫ్‌ల ఆధ్వర్యంలో సుమారు 30 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బాబులాల్ యువసేన నాయకులు షబ్బీర్, ఖాదర్‌బాష,అబ్దుల్లా,ఇస్మాయిల్,సిద్ధిక్,బావుద్దీన్,రహిముల్లా,బషీర్,జిలాన్,గౌస్,ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి తదితరులు పాల్గొన్నారు.

శుద్ధ జల కేంద్రాన్ని ప్రారంభించిన గంగుల

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామంలో గల గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల ఆవరణంలో శుద్ధ జల కేంద్రాన్ని సి పి డి సి చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగుల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తమ తండ్రిగారు అయినటువంటి గంగుల తిమ్మారెడ్డి గ్రామీణ పేద విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత విద్యా అందుబాటులో ఉండాలని పరితపించేవారని అన్నారు. ఆయన ఆశయం మేరకు గ్రామీణ స్థాయిలో ఉన్నత విద్యను యర్రగుంట్లలో నెలకొల్పడం జరిగిందన్నారు. మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి నిధుల ద్వారా కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులకు శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఇంద్రావతి, విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఒకేషనల్ విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

విశాలాంధ్ర - నందికొట్కూరు : మండల పరిధిలోని కొణిదేల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఒకేషనల్ టీచర్ ఉమారాణి ఆధ్వర్యంలో ఒకేషనల్ విద్యలో భాగంగా టైలరింగ్ అభ్యసించే విద్యార్థులు పారిశ్రామిక సందర్శనలో భాగంగా బుధవారం నందికొట్కూరు పట్టణంలో ప్రముఖ టైలరింగ్ సెంటర్‌లను బోటిక్ సెంటర్‌లను దర్శించి అక్కడ వారు ఉపయోగించే కుట్టు మిషన్లు కంప్యూటర్ కుట్టు మిషన్‌లను వాటి పనితీరు గురించి తెలుసుకోవడం జరిగింది. అదే విధముగా వర్కర్‌లను పని నైపుణ్యాలను అడిగి తెలుసుకున్నారు .దీనివలన విద్యార్థులకు మంచి అవగాహన కలిగిందనీ, భవిష్యత్‌లో స్వయం ఉపాధి అదే విధంగా స్వయంగా ఇంట్లో తమకు టైలరింగ్ కొరకు ఇతరులపై ఆధారపడే అవసరం ఉండదని ఒకేషనల్ టీచర్ ఉమారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బీసన్న,రఫీ అహ్మద్, ఆనందరావు,వ్యాయామ ఉపాధ్యాయులు స్వామి దాస్ రవికుమార్ , తదితరులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమం

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : మండల పరిధిలోని పెద్దనంత పురం గ్రామంలో బుధవారం రోజు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించిన వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, ఉద్యానవన అధికారిని చందన. వారు మాట్లాడుతూ మిరపలో నల్ల తామర పురుగులు ఆశించడం గమనించామని వాటికి తప్పక యజమాన్యం పద్ధతులు పాటించాలని సూచించారు.అదేవిధంగా అధిక సాంద్రతలో నాటుకోవడం వల్ల పురుగులు ఉధృతది ఎక్కువగా ఉంటుంది అందువల్ల సిఫారసు చేసిన 60x45 సెంటీమీటర్ల దూరంలో నాటుకోవాలని రైతులు సామూహికంగా నీలిరంగు లేదా తెలుపు రంగు జిగురు అట్టను ఎకరాకు 30 నుండి 40 వరకు మొక్కలను ఎత్తుకు దగ్గరగా మార్చుకోవడం ద్వారా తల్లి పురుగుల ఉధృతి తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెర్రీ కల్చర్ అధికారిని అరుణ,విలేజ్ అర్టికల్చర్ అసిస్టెంట్ జీవన్,ఐడీఎస్ఎఫ్ స్టాఫ్ భాష, వెటర్నరీ అసిస్టెంట్ విజయలక్ష్మి మరియు రైతులు పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మానవ హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ కంబగిరి స్వామి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ నందు హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ కొలిమిగుండ్ల శాఖ ఆధ్వర్యంలో మానవ హక్కులపై అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. ప్రతి ఒక్కరూ హక్కులపై అవగాహన కలిగినప్పుడే తమ హక్కులను కాపాడుకోగలరని అన్నారు. తమ హక్కులతో పాటు ఇతరుల హక్కులను కూడా గౌరవించాలన్నారు. రాజ్యాంగం ప్రాథమిక హక్కులతో పాటు ప్రాథమిక విధులను కూడా ఇచ్చిందని,వాటికీ భంగం కలగకుండా రక్షణ కల్పించింది అన్నారు. కార్యక్రమంలో బాబు, దస్తగిరి, నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండల కేంద్రంలోని గ్రంథాలయం పరిధిలో ఈనెల 14 వ తేదీ నుంచి 20వ తేదీ వరకు చేపట్టిన గ్రంథాలయ వారోత్సవాలు ముగిసావన్నీ గ్రంథాలయ శాఖ అధికారిని నూలక స్రవంతి తెలిపారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం మండల కేంద్రం లోని జంగాల పేటలోని ఎంపీపీ స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బషీర్ అహ్మద్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వేసవి నాటికి సురక్షిత మంచినీరు : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - బేతంచెర్ల : వేసవికాలం నాటికిడోన్, బేతంచెర్ల మండలాలకు సురక్షిత మంచినీరు అందించే ఒదుకు కృషి చేస్తున్నామని,వేసవికాలంలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జలవనరుల శాఖ అధికారుల కృషి అభినందనీయని జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు.బుధవారం గోరకల్లు రిజర్వాయర్ ను సందర్శించి అక్కడి నుంచి నేరుగా బేతంచెర్ల మండలంలోని బుగ్గానపల్లె గ్రామం దగ్గర ఉన్న సంపును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ సంపు దగ్గర వాటర్ ఫ్లోరైడ్ సాంద్రతల పరిమాణాలను అక్కడకక్కడే పరీక్షించి జలవనరుల శాఖ అధికారులకు తగు చర్యలు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 340 కోట్లతో తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వ ప్రోత్సాహంతో మంచి నీరు అందించేందుకు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి గోరకల్లు ద్వారా రిజర్వాయర్ ద్వారా అందించబోతున్నామని,వచ్చే నవంబర్ నాటికి ప్రాజెక్టు పూర్తి కావడానికి సమయం ఉన్నా, మెగా ఇంజనీరింగ్ సంస్థ వారు ఇంకా ముందుగానే అంటే వచ్చే ఎప్రిల్ కు పూర్తి చేసి మంచినీరు అందించడం శుభకరిణామం అని, ఇంకా ప్రాజెక్టు కు అడ్డుగా 340 బి హైవే పనులు,అటవీ శాఖ అనుమతులు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించి ముందుకెళ్తామని, ప్రజలు ఎక్కడా ఫ్లోరైడ్ బారిన పడకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అలాగే ఎన్ఆర్జిఎస్, గ్రౌండ్ వాటర్ ద్వారా నీటి వనరులను పెంచేందుకు జిల్లా యంత్రాంగం అలుపెరగని కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్,ఎంపీడీవో ఫజల్ రహిమాన్, డోన్ ఆర్డీవో నరసింహులు, డోన్,బేతంచెర్ల తహసిల్దార్ నాగమణి, ఎంఈఓ సోమశేఖర్,ఏఈలు మహేష్,రాజశేఖర్ రెడ్డి, బాలకృష్ణ, మెగా సంస్థ అధికారి వాసు,నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ దేశాల ప్రతినిధులతో అంతులేని అనుభూతి..

నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ప్రపంచ దేశాల ప్రతినిధులతో గ్రూప్ డిస్కర్షన్ అంతులేని అనుభూతి ఇచ్చిందని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పేర్కొన్నారు. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షులు హెచ్ఇ ఫిలెమోన్ యాంగ్, ప్రపంచ దేశాల ప్రతినిధులతో గ్రూప్ డిస్కర్షన్ ఎంతో విజ్ఞానం, అనుభూతినిచ్చిందని, నా జీవిత కేరీర్‌కు ఈ గ్రూప్ సంభాషణ చాలా ఉపయోగపడు తుందని ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం అమెరికా దేశం న్యూయార్క్ నగరం నుంచి ఫోన్ ద్వారా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాత్రికేయులతో మాట్లాడుతూ అగ్ర రాజ్యం అమెరికా దేశం న్యూయార్క్ నగరంలో ఈ నెల 18 నుంచి 22వ తేదీ వరకు 79వ యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయని, ఈ ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనేందుకు తనకు అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా న్నారు. ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షులు హెచ్ఇ ఫిలెమోన్ యాంగ్ తో పాటు నమీబియా శాశ్వత ప్రతినిధి నెవిల్లే మెల్విన్ గెర్త్, ఐక్యరాజ్య సమితి డిప్యూటీ సెక్రటరీ జనరల్ అమీనా మొహమ్మద్ లతో పాటు ప్రపంచ దేశాల ప్రతినిధులు, ఐక్యరాజ్య సమితి ఉన్నతాధికారులు, భారత ప్రతినిధులు ఎంపీ విజయసాయిరెడ్డి, తేజేస్వి సూర్య తదితరులతో గ్రూప్ డిస్కర్షన్‌లో పాల్గొనడం మరువలేనిదన్నారు.

పని వేళల పెంపు ఆలోచన విరమించాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పని వేళలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పెంచాలని విద్యాశాఖ అధికారులు చేసిన ప్రతిపాదనలను ఉప సంహరించు కోవాలని ఎస్టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి శివశంకర్ కోరారు. చాగలమర్రి మండల ఉన్నత పాఠశాల ఉపాధ్యా యులు భోజన విరామ సమయంలో మండల విద్యాశాఖ అధికారి న్యామతుల్లా, పెద్ద బోధనం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కాత్యాయని ఎస్‌టియు,పిఆర్‌టియు ఉపాధ్యాయులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి శివశంకర్, పిఆర్‌టియు జిల్లా కౌన్సిలర్ నారాయణమూర్తి,జిల్లా ఉపాధ్యక్షుడు మహబూబ్ బాషా మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు ఎవరి ప్రయోజనాలను ఆశించి పాఠశాలల పనివేళలు పెంచుతూ ప్రతిపాదనలు చేస్తున్నారో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలో పాఠశాల పనిగంటలను పరిశీలిస్తే ఎక్కడ ఏ రాష్ట్రంలో కూడా ఈ విధానం అమలులో లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు పాఠశాలల మీద ప్రయోగాలు చేయకుండా ప్రభుత్వ పాఠశాలల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, పాఠశాలల పనిగంటల పెంపు ప్రతిపాదనలు విరమించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ ఉద్యమాలకు సిద్ధం కావడమే శరణ్యం అవుతుంది అన్నారు. ఇలాంటి ఏకపక్ష విధానాలు అనుసరించడం వలననే గతప్రభుత్వానికి ఉద్యోగులు తగిన మూల్యం చెల్లించారాని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు కృష్ణశాస్త్రి, హరినాథ్ రెడ్డి, సురేషప్ప, భాస్కర్ రెడ్డి, వై శ్రీనివాసులు, ఓబుళపతి, బాలస్వామి, ఇజాజుద్దీన్, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర్లకు ఇచ్చిన ఎస్టీ హామీని నెరవేర్చాలి..!

అసెంబ్లీలో ప్రస్తావించిన పల్లె సింధూర రెడ్డి
ధన్యవాదాలు తెలిపిన వడ్డె చక్రధర్

విశాలాంధ్ర - మిడుతూరు : గత సార్వత్రిక ఎన్నికల హామీలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వడ్డెర్లకి ఇచ్చిన ఎస్టీ హామీ వెంటనే నెరవేర్చాలని నంద్యాల జిల్లా వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డె చక్రధర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశంలో ప్రశ్నోత్తరాలలో భాగంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వడ్డెర్లు తెలుగు రాష్ట్రాల్లో పడుతున్నటువంటి కష్టాలు, శారీరక శ్రమ, క్వారీల్లో మగ్గిపోతున్న అటువంటి వడ్డెర్లకు, అలాగే మట్టి పని కూలి పని చేసుకున్నటువంటి వడ్డెరలకు అండగా నిలవాలని నాటి తెలుగుదేశం ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వడ్డెరలను ఎస్టీ జాబితాలోకి చేర్చడానికి అసెంబ్లీలో తీర్మానం చేయడానికి వేసినటువంటి సత్యపాల కమిటీ ని గుర్తు చేస్తూ నేడు కమిటీ ని పునరుద్ధరించి అసెంబ్లీ తీర్మానం చేయవలసిందిగా చంద్రబాబు నాయుడు ని కోరడం జరిగిందన్నారు. అంతేకాక వడ్డేఓబన్న జయంతిని అధికారికంగా జనవరి 11వ తేదీన ప్రభుత్వ ఖర్చులతో నిర్వహించాలని చెప్పడం అభినందనీయమన్నారు. మా వడ్డెర కష్టాలను గుర్తించిన ఎమ్మెల్యే కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

రాఘవేంద్ర పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ్..

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్ : విద్యార్థినిలకు రక్షణ కల్పించలేని రాఘవేంద్ర పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బుధవారం నంద్యాల పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ధనుంజయ్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా చాగలమర్రి మండల కేంద్రంలో ఉన్న రాఘవేంద్ర ప్రైవేట్ పాఠశాలలో జరిగిన ఘటపై విద్యాశాఖ అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. రాఘవేంద్ర పాఠశాల యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్న మండల ఎంఈఓ అనురాధను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. చాగలమర్రి రాఘవేంద్ర స్కూల్ కరస్పాండెంట్ ఒక ఎయిడెడ్ స్కూల్ హెచ్ఎం గా విధులు నిర్వహిస్తూ, అదే ఎయిడెడ్ స్కూల్ ఆవరణలోనే మరొక ప్రైవేట్ స్కూల్ నడుపుతూ,ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ బోర్డు లేకుండా, ఆట స్థలం లేకుండా, సీసీ కెమెరాలు పర్యవేక్షణ లేకుండా, ఇష్టారాజ్యంగా పాఠశాలను నడుపుతున్నప్పటికీ మండల స్థాయి విద్యాశాఖ అధికారులు కానీ జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారులు కానీ ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తక్షణమే నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి చాగలమర్రి రాఘవేంద్ర పాఠశాలలో జరిగిన ఘటన పై సమగ్ర విచారణ జరిపి, ప్రైవేట్ పాఠశాలలపై పర్యవేక్షణ లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న చాగలమర్రి ఎంఈఓ అనురాధను సస్పెండ్ చేసి, రాఘవేంద్ర పాఠశాలను సీజ్ చేసి, కరస్పాండెంట్ సుదర్శన్ రెడ్డి పై క్రిమినల్ కేసులు నమోదు చేసికఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాఘవేంద్ర పాఠశాల ముందు ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు సురేష్,ఎర్రిస్వామి, ఉపాధ్యక్షులు మహానంది, ఏఐఎస్ఎఫ్ నంద్యాల పట్టణ అధ్యక్షులు సంతోష్, నాయకులు వెంకటేష్, నరసింహ గౌడ్, రామ్ చరన్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా పనులను పూర్తి చేయండి

విశాలాంధ్ర - పాణ్యం : మండల పరిధిలోని గోరుకల్లు రిజర్వాయర్ నుండి పైపులైన్ ద్వారా డోన్ నియోజకవర్గానికి తీసుకెళ్లే వాటర్ గ్రేడ్ పనులను నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ బుధవారం పరిశీలించి పనుల పురోగతిపై ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు.డోన్ నియోజకవర్గంలోని బేతంచెర్ల,ప్యాపిలి, డోన్ మండలాలకు త్రాగు నీటిని సుమారు 351 కోట్ల వ్యయంతో,0.5 టీఎంసీల నీటిని తరలించేందుకు ముమ్మరంగా గత ప్రభుత్వ హయాంలో పనులను చేపట్టడం జరిగింది.రిజర్వాయర్ నుండి బేతంచెర్ల మండలం వరకు పైపులైన్లు పూర్తి చేశారు.కానీ డోన్, ప్యాపిలి మండలాల్లో పనులను త్వరితగతిన వచ్చే వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా పనులను పూర్తి చేయాలని మెగా కంపెనీ కాంట్రాక్టర్ ను జిల్లాకలెక్టర్ ఆదేశించారు.పనుల్లో అలసత్వం వహించిన,నాణ్యత ప్రమాణాలు లోపించిన కఠిన చర్యలు తప్పవని కాంట్రాక్టర్ను హెచ్చరించారు. కలెక్టర్ వెంట ఆర్డబ్ల్యూఎస్ ఈఈ మనోహర్,ప్రాజెక్ట్ డిఈ సోమశేఖర్,వాటర్ గ్రిడ్ ఏఈ లు బాలకృష్ణ,జగదీప్ రెడ్డి,ఎల్ల రాజు,గోరకల్లు రిజర్వాయర్ ఇంజనీర్స్ శుభకుమార్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - గడివేముల : రాష్ట్ర వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ సిఐడి అడిషనల్ డీజీపీ డాక్టర్ రవిశంకర్ అయ్యనార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం గడివేముల మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ నందు కర్నూల్ సిఐడి రీజినల్ ఆఫీస్ ఆర్ఓ డీఎస్పీ వాయిద్ భాష, నంద్యాల డిఎస్పి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ ఫోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టి వర్గాలపై అఘాయిత్యాలు, వివక్షను నివారించడానికి రూపొందించబడిన ఎస్సీ ఎస్టీ ఫోక్సో చట్టాలలోని చట్టపరమైన నిబంధనలపై, విద్యార్థిని విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పోలీస్ అధికారులు మరియు ఎస్సీ, ఎస్టి విజిలెన్స్ కమిటీ సభ్యులు హాజరై చట్టాల పై ప్రసంగించి, ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు చట్ట ప్రకారం ఎలా రక్షణ పొందాలి అని విద్యార్థులకు, ప్రజలకు చట్టాల పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి శ్రీమతి చింతామణి , సిఐడి డిఎస్పి వాయిద్ భాషా , నంద్యాల డిఎస్పి శ్రీనివాసరెడ్డి ఎంపీడీవో వాసుదేవ గుప్తా , తాసిల్దార్ వెంకటరమణ , సిఐడి ఇన్స్పెక్టర్ శ్రీధర్, పాణ్యం ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, గడివేముల సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి ,మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శైలజ , ప్రజలు మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పని సర్దుబాటు చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రాష్ట్రంలో చాలా పాఠశాలల్లో ఇటీవల అనేకమంది ఉపాధ్యాయులు పదవీ విరమణ చెందారని,అనంతరం తరగతి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పదవీ విరమణ గావించిన ఉపాధ్యాయ స్థానంలో పని సర్దుబాటు చేయాలని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి. మౌలాలి, ఎం.ఆజాంబేగ్ లు తెలిపారు. ఎస్టియు నంద్యాల జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు పదవీ విరమణ పొందిన కారణంగా జిల్లాలోని అనేక పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత ఏర్పడిందని, ఇది పదవ తరగతి పరీక్ష ఫలితాలపై ప్రభావం చూపనుందని,అలాగే ఆరోగ్య కారణాల రీత్యా అర్హులైన ఉపాధ్యాయులను పని సర్దుబాటు నుంచి మినహాయింపునివ్వాలని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వెబ్ సైట్ కన్వీనర్ జి నాగేంద్రకుమార్, జిల్లా కార్యాలయ ఇన్చార్జి ఎల్. సుబ్బయ్య, మహానంది మండల బాధ్యులు జి.నాగేంద్ర కుమార్, ఎయిడెడ్ బాధ్యులు వెంకటేశ్వరరావు, జిల్లా కౌన్సిలర్ ఎల్ చంద్రశేఖర్, ఎస్టీయూ నాయకులు తిరుపతయ్య, భాస్కర్, శ్రీనివాసులు, గురుప్రసాద్, చంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వాటిని సద్వినియోగం చేసుకోవాలని డిఎస్పి రవికుమార్ అన్నారు. గ్రంథాలయాల వారోత్సవాల ముగింపు సందర్భంగా ఆళ్లగడ్డ ప్రభుత్వ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిణి అరుణ కుమారి ఆధ్వర్యంలో గ్రంథాలయంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా డిఎస్పి, తహశీల్దారు జ్యోతి రత్నకుమారి, ఎంఇఓ శోభ వివేకవతి, వైపిపిఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవయ్య, న్యాయవాది షాహినా బేగంలు పాల్గొన్నారు.ఈ సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ కర్నూలులో మూడవ తరగతి చదువుతున్నప్పుడు తాను తన ఇంటి వద్ద ఉన్న గ్రంథాలయానికి ప్రతిరోజు తోటి విద్యార్థులతో వెళ్లి సంతకం చేసి బొమ్మల పుస్తకాలు చూసిన అంశాన్ని గుర్తు చేసుకున్నారు. తాను తెలుగు మీడియం విద్యార్థి అయినప్పటికీ ఇంగ్లీషులోని బొమ్మల పుస్తకాలు ఆకర్షణీయంగా ఉండడంతో వాటిని చూసే వాడినన్నారు. ఎక్కువ సందర్భాల్లో గ్రంథాలయంలోనే పుస్తకాలు చదివే వారమన్నారు. విద్యార్థులను ఎవరైనా ఇబ్బంది పెడితే సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచి వారిపై చర్యలు తీసుకుంటామని డిఎస్పి భరోసా ఇచ్చారు. గ్రంథాలయాధికారిణి అరుణకుమారి మాట్లాడుతూ వారం రోజులపాటు సాగిన గ్రంథాలయ వారోత్సవాలు విజయవంతం అయ్యేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థులు పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటి బహుమతులు గెలుపొందినట్లు అరుణకుమారి తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: మండల కేంద్రాలలో మార్కెఫెడ్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సోమన్న డిమాండ్ చేశారు. రాష్ట్ర సమితి పిలుపు మేరకు బుధవారం జిల్లా సహాయ కార్యదర్శి కె. భాస్కర్ తో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓ రవికుమార్ కి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హామీ మేరకు రైతుకు రూ. 20వేల పెట్టుబడి సాయం రబీ సీజన్లోనే ఇవ్వాలని. అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించి దళారీల వ్యవస్థను రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

సాధారణ కార్యకర్తకు రాష్ట్రస్థాయి పదవి

విశాలాంధ్ర-అవుకు : కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం న్యాయం చేస్తాము అని చెప్పిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్న మాట ప్రకారం ఒక సాధారణ కార్యకర్తకు రాష్ట్రస్థాయి పదవి ఇచ్చారు. టీడీపీలో సాధారణ కార్యకర్తకు సైతం పదవులు వస్తాయి అనడానికి నిదర్శనమే అరుణ్ కుమార్ నాయక్. అవుకు పట్టణానికి చెందిన టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటరమణ నాయక్ కుమారుడు ఎస్ అరుణ్ కుమార్ నాయక్ గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులయ్యారు. గత ఎన్నికల్లో తండ్రి అడుగుజాడల్లో పయనిస్తూ బీసీ జనార్దన్ రెడ్డి గెలుపులో కీలక పాత్ర వహించిన అరుణ్ కుమార్ నాయక్ కు రాష్ట్రస్థాయి పదవి దక్కడంతో బంధువులు, స్నేహితులు, గిరిజన సోదరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి నాపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యత అప్పజెప్పినందుకు కృతజ్ఞతలు తెలుపుకుం టున్నారని అన్నారు. మరింత బాధ్యతగా పనిచేసే గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. టీడీపీలో కష్టపడే పని చేసే వారికి ఏ రోజుకైనా గుర్తింపు లభిస్తుందని అన్నారు.

రైతులకు పంట,తెగుళ్లపై అవగాహన

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : మండల పరిధిలోని గ్రామాల్లో జోలదోరాసి,కలుగొట్ల గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏ.ఓ నిరంజన్ సెనగ వరి పంట పొలాలను పరిశీలించారు.శనగ పంటలో ప్రస్తుతం మొదలుకుల్లు తెగులు, ఎండు తెగులు ఆశించి మొక్కలు పశుపుపచ్చగా మారి చనిపోవడం జరుగుతుందన్నారు.ఈ తెగులు శిలింద్ర కారకం భూమిలో ఉండి పంటను నష్ట పరుస్తుందన్నారు. ఆశించిన పంటను కాపాడుకోవడం సాధ్యం కాదని, నివారణ చర్యగా సాఫ్ పౌడర్ గాని, హెక్సాకొనజోల్ వంటి తెగులు మందులను పురుగుమందులతో పాటు కలిపి పిచికారి చేసుకొవాలని, లేదా ట్రైకోడెర్మా విరిడితో పంట లేనప్పుడు పశువుల ఎరువుతో పాటు భూమిలో కలిపి ఈ శిలీంద్రం నివారించుకోవాలన్నారు.రబి పంట నమోదు రెండు రోజులలో రైతు సేవా కేంద్రం పరిధిలో ప్రారంభమవుతుందని రైతులందరూ వారు వేసిన అన్ని పంటలను పంట నమోదు చేసుకోవాలని, రైతుల స్వచ్ఛందంగా పంటల బీమాకు సంబంధించిన ప్రీమియంను ప్రస్తుతం చెల్లించవలసిందిగా తెలియజేసారు. బీమా ప్రీమియంకు సంబంధించి పోర్టల్ ప్రస్తుతం అందుబాటులో ఉన్నదని రైతులు రైతు సేవ కేంద్రంలో సందర్శించి సెనగ మినుము జొన్న పంటలను బీమా నమోదు చేసుకోవాలన్నారు.

ప్లాస్టిక్‌ను నిషేధించాలి : బీసీ ఇందిర రెడ్డి

విశాలాంధ్ర - బనగానపల్లె : పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించి,పచ్చదనం పెంపొందించి బనగానపల్లెను ప్లాస్టిక్ రహిత, హరిత నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిర రెడ్డి నా బనగానపల్లె - నా ఆరోగ్యం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ఈ మేరకు బనగానపల్లెలో వివిధ వ్యాపారా సంస్థలు, కళాశాలలు,పాఠశాలల్లో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా బుధవారం బనగానపల్లె పట్టణంలోని శ్రీ సాయి సిద్ధార్థ జూనియర్ కాలేజీలో విద్యార్థిని, విద్యార్థులతో మమేకమై ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లతో జరిగే అనర్థాల గురించి వివరించారు. కేన్సర్ కారకాలైన ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి ఒక్కరూ మానివేయాలని అలాగే ఇంటింటా చెట్లను నాటి పచ్చదనం పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వాణిజ్య విభాగ చైర్మన్ టంగుటూరి సీనయ్య, ఉపాధ్యాయుడు నాగరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

విశాలాంధ్ర - రుద్రవరం : లబ్ధిదారులు నూతనంగా నిర్మించే పక్క గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని హౌసింగ్ డిఇ విజయబాబు , ఏ ఈ నాగరాజు తెలిపారు. బుధవారం మండలంలోని ఆలమూరు, నరసాపురం గ్రామాలలో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న పక్కా గృహాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాజ్ యోజన గ్రామీణ్ మరియు అర్బన్ పథకం కింద మంజూరైన వివిధ దశలో ఉన్న నిర్మాణాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ నిర్మాణాలను 2025 మార్చి చివరినాటికి పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణాలు పూర్తి చేసుకున్న గృహాలకు బిల్లులను ఎప్పటికప్పుడు వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. బిల్లుల చెల్లింపుకు కొరత లేదన్నారు. వారి వెంట వర్క్ ఇన్స్పెక్టర్ ఆనంద్ సిబ్బంది ఉన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 21, నవంబర్ 2024

అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయాలి : ఏపీ రైతు సంఘం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ నిధులు రూ.20 వేలు వెంటనే విడుదల చేయాలని ఏపీ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాధం, కౌలురైతుసంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్యలు డిమాండ్ చేశారు. బుధవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు రైతు సంఘం జిల్లా నాయకులు సురేంద్ర యాదవ్ అధ్యక్షత వహించారు.ఈ ధర్నానుద్దేశించి కె.జగన్నాథం, బి.తిమ్మయ్యలు మాట్లాడుతూ రైతులు వ్యవసాయం కొరకు బ్యాంకుల్లో, ప్రైవేటు అప్పులు చేసి పెట్టుబడి పెడుతున్నారని వ్యవసాయం గిట్టుబాటు గాక ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు తక్షణమే డబ్బులు విడుదల చేయాలన్నారు. రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయాలన్నారు. 2018 సంవత్సరంలో కరువు వచ్చింది అప్పటి టిడిపి ప్రభుత్వం వారికి నష్ట పరిహారం ఇవ్వకుండా రైతులకు అన్యాయం చేసిందన్నారు. ప్రభుత్వం ఇప్పుడు నీరు చెట్టు కార్యక్రమానికి డబ్బులు విడుదల చేస్తున్నారని అదే విధంగా గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కరువు వల్ల నష్ట పోయిన రైతులకి వంట నష్టపరిహారాన్ని తక్షణమే విడుదల చేయాలన్నారు. వేరుశనగ,పత్తికి గిట్టు బాటు ధరలు కలి ్పంచాలన్నారు. సిసిఐ ద్వారా పత్తిని కొనుగోలు చేయాలన్నారు.పత్తి పంటకు ఒక ఎకరానికి 40,000వేల నుండి రెండు లక్షల రూపాయల వరకు పెట్టుబడి అవుతుందని ఈ నేపథ్యంలో పత్తిని పదివేల రూపాయల ప్రకారం సీసీఐ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు, కృష్ణ, రబియా, బాష పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు వెంటనే కూల్చేయాలి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర బ్యూరో -కర్నూలు : సి క్యాంప్ సెంటర్ లో ఉన్న బస్టాండ్ స్థలంలో కొంతమంది అక్రమార్కులు నిర్మించిన షాపులను వెంటనే తొలగించి బస్ షెల్టర్ ను ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయ ఇన్చార్జి మేనేజర్ స్వర్ణలతకి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్న, నగర నాయ కులు కృష్ణ, చంటి, కుమార్, లాజర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసుల, బీసన్న మాట్లాడుతూ ప్రజలకు అసౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకొని బస్ షెల్టర్‌ను తొలగించి ప్రైవేట్ షాపులు ఏర్పాటు చేసుకున్నప్పటికీ మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహించడం సిగ్గు చేటన్నారు. గత నాలుగు రోజుల నుంచి వార్త పత్రికల్లో న్యూస్ ఛానల్‌లో కథనాలు వస్తున్న ప్పటికీ మున్సిపల్ శాఖ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించక పోవడం దారుణమన్నారు. ఈ షాపుల పైన ఏఐవైఎఫ్‌గా టౌన్ ప్లానింగ్ అధికారికి సంప్రదించినప్పటికీ కనీసం వినతిపత్రం తీసుకోవడానికి కూడా ఇష్టపడడం లేదంటే అక్రమ కట్టడాల్లో వీరికి కూడా వాటా ఉందని అనుమా నాలు వ్యక్తమవుతున్నా యన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారి, మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి అక్రమ కట్టడాలను తొలగించి ప్రయాణికులకు అక్కడ సంచరించే జనాలకి ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.మున్సిపల్ స్థలాలు అన్యక్రాంతం కాకుండా కాపాడాలని వారు మున్సిపల్ అధికారులను కోరారు . అధికారులకు వారి విధుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే సి క్యాంపు బస్టాండులో అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించడంతో పాటు ఆక్రమణకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. మున్సిపల్ అధికారులు వారి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని లేనిపక్షంలో ఏఐవైఎఫ్ గా అక్రమ కట్టడాలను తొలగించేంత వరకు దశల వారి ఆందోళన చేస్తామని దానికి మున్సిపల్ శాఖ అధికారుల బాధ్యత వంచవలసి ఉంటుందని వారు హెచ్చరించారు.

మంజూరు పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - కల్లూరు: ప్రపంచ మరుగుదొడ్ల సంధర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రారంబించిన హమారా సౌచాలై హమారా సమ్మాన్ ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కల్లెక్టర్ కార్యలయం నందు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కల్లూరు మండలంలోని తడకనపల్లె, బస్తిపాడు, చిన్నటేకూరు, నాయకల్లు తదితర గ్రామాలలోని లబ్ధిదారులకు నూతన వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుటకు మంజూరు పత్రములు జారీ చేయడం జరిగింది. ఎమ్పీడీవో జీఎస్ఎన్ రెడ్డి, ఇవోఆర్డి జి.నగేష్, ఆర్డబ్ల్యూస్ ఏఈ సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు జిల్లా నీటీ పారిశుద్య కమిటీ నందు తడకనపల్లే గ్రామ సర్పంచ్ షేక్ సహేరా బీ సభ్యులుగా నియమించినట్లు నట్లు వెల్లడించారు.

విద్యార్థులకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర - పెద్దకడబూరు: గ్రంథాలయ శాఖ 57వ వారోత్సవాలు మండల కేంద్రమైన పెద్దకడబూరులో బుధవారం గ్రంథాలయ అధికారిణి ఆశాజ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ పోటీలలో పాల్గొని, గెలుపొందిన విద్యార్థులకు ఆదర్శ పాఠశాలలో బహుమతులు అందజేశారు. వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానానికి భాండాగారాలు అని విద్యా ర్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జున, రాఘవేంద్ర, ఖాజా హుస్సేన్, చాంద్ బాష, వీరేష్, ఖాజా మొహినుద్దీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు

విశాలాంధ్ర - ఆదోని రూరల్: 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నేటితో ముగింపు పలికారు. ఈనెల 14 నుంచి 20 వరకు గ్రంథాలయ అధికారి సుజాత నేతృత్వంలో వార్షికోత్సవాలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కాంపిటీషన్ పోటీలు నిర్వహించే విద్యార్థులను, ఉపాధ్యాయులను, పాఠకులను ఎంతో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా గ్రంథాల అధికారి సుజాత మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే పుస్తకాలతో పాటు దినపత్రికలు, చరిత్రలు చదివి ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని ఆజ్ఞాపించారు. అతిథులకు శాలువా కప్పి, ఘనంగా సన్మానం చేసి, మెమొంటోలను అందజేశారు.

పార్టీ సభ్యత్వాన్ని పెంచడమే లక్ష్యం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ఆదోని నియోజకవర్గంలో టీడీపీ సభ్యత్వ నమోదుతో పార్టీ బలోపేతానికి సభ్యులను పెంచడమే తమ అజెండా అంటూ టీడీపీ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గుడిసె ఆదికృష్ణమ్మ అన్నారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. మండలంలోని పెద్ద తుంబలం గ్రామంలో ఆమె ఆదేశానుసారం గ్రామ టీడీపీ నాయకులు నరసప్ప, శ్రీనివాసులు ఆధ్వర్యంలో కౌలుట్ల, రాముడు, ఈరన్న పలువురు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. సభ్యత్వంతో పార్టీ నాయ కులకు, కార్యకర్తలకు కలిగే మంచి విషయాలను వివరించారు.

// సంక్షిప్త సమాచారం //

అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : 57వ జాతీయ గ్రంథాలయం వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించగా ఆశాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో కేశవరెడ్డి స్కూలు నందు గత వారం రోజుల నుంచి ప్రతిరోజు వ్యాసరచన క్రీడల ఆటల పోటీలు నిర్వహించినట్టు గ్రంథా లయ అధికారి సంధ్యారాణి తెలిపారు. ఆసక్తిగా పాల్గొన్న విద్యార్థులకు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి స్కూలు ఉపాధ్యాయ సిబ్బంది, గ్రంథాలయ అధికారి సంధ్యారాణి పాల్గొన్నారు.

మార్కెట్లో ఉల్లిగడ్డల గరిష్ట ధర రూ.4412

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌కు బుధ వారం 275 మంది రైతులు వివిధ రకాల పంటల ఉత్పత్తులు వచ్చాయి. 5040 క్వింటాళ్ల ఉల్లి గడ్డలు తెచ్చారు. క్వింటాల్ రూ.515, మధ్యధరా రూ.3891, రూ.గరిష్ట ధర రూ.4412 పలికింది. వేరుశనగలు గరిష్ట ధర రూ.6129, మొక్కజొన్నలు రూ.2246, శనగలు రూ. 6031, ఎండు మిరపకాయలు రూ.15513, కొర్రలు రూ.3309, మినుములు రూ.8321, సజ్జలు రూ.2169 చొప్పున కొనుగోలు చేశారు.

రోడ్డుకు అడ్డంగా పెట్టిన రాళ్లు

విశాలాంధ్ర - హొళగుంద: హొలగుంద నుండి మార్లమడికి వరకు రూ.5.34 కోట్లతో అధికారులు కొత్త రోడ్డు నిర్మించారు. కొందరు బుడగ జంగాల కాలనీ వద్ద రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా పెట్టడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగింది. రోజు వంద నాది వాహనాలు, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు అధిక సంఖ్యలో ప్రయాణిస్తున్నారు. ఇదేరోడ్డు మీద రైతులు పంట పొలాలకు వెళ్లి వ్యవసాయ పనులను చేసుకుంటున్నారు. కొందరు రోడ్లకు రాళ్లు అడ్డంగా పెట్టడం వల్ల రాత్రి వేళల్లో ఎవరైనా రాళ్ళను ఢీకొని పడిపోతే ఎవరు దిక్కు అని ప్రజలు అధికారులను ప్రశ్నించారు. కాలనీ ప్రజలకు ఎలాంటి హాని కలగ కుండా స్పీడ్ బ్రేకర్లు వేసిన చోటే రోడ్డుకు రాళ్లు అడ్డంగా పెడితే ఎలా అని అధికారులను ప్రజలు నిలదీస్తున్నారు. రోడ్డు ఇరువైపులా రాళ్లు పేర్చి పెట్టడం వల్ల తిరగడానికి ఇబ్బందిగా ఉన్నదని వాహన యజ మానులు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోని రోడ్డుకు అడ్డంగా పెట్టిన రాళ్ళను తొలగించి పుణ్యం కట్టుకో వాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

యువకుడి మృతి.. పోలీసుల దర్యాప్తు

విశాలాంధ్ర - ఆదోని క్రైం: ఆదోని పట్టణం బార్పేట్ పెద్ద మురుగు కాలువలో అనుమానాస్పద స్థితిలో చనిపోయిన వ్యక్తిని గుర్తించిన పోలీసులు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆదోని పట్టణంలోని కౌడాల్ పేటకు చెందిన తల్లి తాహీరాబాను, నిసార్ అహ్మద్‌ల కుమా రుడైన మహమ్మద్ గౌస్ మద్యం మత్తులో కత్తి తీసుకొని ఆత్మహత్య చేసు కున్నట్లు పోలీసులు నిర్ధారించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన దిలీప్ కుమార్

విశాలాంధ్ర - ఆలూరు: ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా గతంలో పనిచేసిన వెంటనే నరసింహులు వీఆర్‌కు వెళ్లి పోవడంతో ఇంకా ఆయన స్థానంలో సత్యసాయి జిల్లాలో పనిచేస్తున్న, బుధవారం ఆలూరు పోలీస్ స్టేషన్లో కార్యాలయంలో ఎస్సై దిలీప్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కార్యాలయంలో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ఎస్సై బాధ్యతలు స్వీకరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నియోజవర్గంలో శాంతి భద్రతల పర్యవేక్షణ ధ్యేయంగా పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - గూడూరు: గూడూరు పట్టణంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. గూడూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో గ్రంథాలయ అధికారి బి.మధు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రంథాలయ ముగింపు వారోత్సవాలకు ముఖ్యఅతిథిగా తహశీల్దార్ కె.రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథ పఠనం పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. భవిష్యత్తు తరాలకు వారధిగా చరిత్రను అందించాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందని పలువురు ఉపాధ్యాయులు అన్నారు. అనంతరం వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు తహశీల్దార్ బహుమతులను అందజేశారు. ప్రధానోపాధ్యా యులు డి.సురేష్ బాబు, రామ దేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంటనష్ట జాబితాను సరి చూసుకోవాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు: ఖరీఫ్ సీజన్ 2024 పంట కాలానికి సంబంధించి పంటనష్టం ప్రాథమిక జాబితాను రైతు సేవా కేంద్రాలలో రైతులు సరిచూసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో పెద్దకడబూరు మండలాన్ని కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది శ్వేత, ఇందు, రైతులు ఏసేపు, విజయ్ కుమార్, సుందరం తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

విశాలాంధ్ర - హొళగుంద: మార్లమడకి వేదావతి నది నుండి బుధవారం తెల్లవారు జామున 3 గంటలకు తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై బాల నరసింహులు తెలిపారు. హులే బీడుకు చెందిన రెండు ట్రాక్టర్లు, హెలగుంద ఒకటట్రాక్టర్ పట్టుకొని సీజ్ చేశామని అన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఎలాంటి రికార్డు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

లోకాయుక్త, హెచ్ఆర్సీని అమరావతికి తరలిస్తే ఊరుకోం..

విశాలాంధ్ర-పత్తికొండ: కర్నూలులో ఉన్న లోకా యుక్త, మానవ హక్కుల కమీషన్ కార్యాల యాలతో పాటు వక్ఫ్ ట్రిబ్యునల్‌లను రాష్ట్ర ప్రభుత్వం అమరా వతికి తరలిస్తే ఉద్యమాలను చేపడతామని బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.రంగస్వామి, మహేష్, సీనియర్ న్యాయవాదులు హల్తెన్న, నాగ భూషణం రెడ్డి, అశోక్ కుమార్‌లు హెచ్చరించారు. బుధవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయ వాదులు కోర్టు విధులను బహిష్కరించి నాలుగు స్తంభాల దగ్గర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలులో ఉన్న లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ కార్యాలయాలతో పాటు వక్ఫ్ ట్రిబ్యునల్‌లను అమరావతికి తరలించడాన్ని విరమించుకోవాలన్నారు. శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారం రాయలసీమలో వెనుకబడిన కర్నూలులో ఈ కార్యాలయాలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యాలయాలు అమరావతికి తరలించడాన్ని వ్యతిరేకిస్తూ కర్నూలు, అనంతపురం జిల్లాల బార్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో ఇప్పటికే నిరసనలు తెలుపుతున్నామన్నారు. ఉమ్మడి కర్నూల్ జిల్లా రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ కార్యాలయాలు తరలిపోకుండా చూడాలని కోరారు. లేనియెడల ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎల్లారెడ్డి, శ్రీనివాస రెడ్డి, సత్యనారాయణ, మల్లికార్జున, రాజశేఖర్, రమేష్, ప్రసాద్, సూరజ్ నబి, సుధాకృష్ణ, నెట్టేకల్లు, రఘు శేఖర్, ఇలియాస్, మధుసూదన్, రాజవర్ధన్, మధు, హరికృష్ణ, నాగరాజు, రవితేజ, నాగభూషణం, సాంబ తదితరులు పాల్గొన్నారు.

హోటల్ యజమానులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: ఎమ్మార్పీ ధరలకంటే అధిక రేట్లకు విక్రయిస్తున్న హోటల్ యజమాన్యాలపై చర్యలు తీసు కోవాలి ఏఐవైఎఫ్ నాయకులు లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కమిషనర్ చల్ల దయాకర్ రెడ్డిని కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో చల్ల దయాకర్ రెడ్డిని వినతి పత్రం అందజే శారు. అనంతరం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, నగర కార్య దర్శి బీసన్నలు మాట్లాడుతూ నగరం లో ఇంటర్నే షనల్ ఫుడ్ వరల్డ్, నేష నల్ హైవేలో హోటల్ యజ మాన్యాలు హోటల్‌కు వచ్చే కస్టమర్ల కి తాగునీరు ఏర్పాటు చేయకుండా కచ్చి తంగా వాటర్ బాటిల్ కొనాల్సిందేనని కరాకండిగా చెబుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయ న్నారు. వాటర్ బాటిల్, కూల్ డ్రింక్స్ ఎమ్మార్పీ రేట్ల కంటే అధిక రేట్లకు విక్ర యిస్తున్నారని, ఈ విషయం పై ప్రశ్నిం చగా హోటల్స్ యజమాను లు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండని కస్టమర్లపైనే దురుసుగా ప్రవర్తిస్తున్నా రన్నారు. అలాంటి హోటల్స్‌లో తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకో వాలన్నారు. రెండు హోటళ్లకు సంబం ధించిన బిల్లులతో సహా లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కమిషనర్ సమర్పించామని, వాటిపై విచారణ జరిపించి చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. మండి బిర్యానీల హోటల్లో కస్టమర్లకు తాగేందుకు మంచినీళ్లు కూడా ఇవ్వ ట్లేదని, వాటిపైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. డిప్యూటీ కమి నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి కృష్ణ, నగర నాయకులు చంటిలు పాల్గొన్నారు.

ఆ కార్యాలయాలు కర్నూలులోనే కొనసాగుతాయి : మంత్రి

విశాలాంధ్ర-బ్యూరో కర్నూలు : జిల్లా ప్రజల మనోభావాలను గౌరవించే చారిత్రాత్మక నిర్ణయం సీఎం చంద్రబాబు నాయుడు తీసుకు న్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. అమరావతిలోని సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో మానవ హక్కుల కమిషన్, లోకాయుక్త కార్యా లయాలు కర్నూలులోనే ఉంచుతున్నట్లు సీఎం చెప్పా రని మంత్రి తెలిపారు. హెచ్ఆర్సీ లోకాయుక్త కార్యాలయాలు కర్నూలులోనే కొనసాగించాలని రాయలసీమ ప్రజాప్రతినిధులందరం సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రజల మనోభావాలను గౌరవిస్తూ ఈ మేరకు మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తామన్న తమ ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనమని టీజీ భరత్ తెలిపారు. ఈ గొప్ప నిర్ణయం రాయలసీమ ప్రజలకు న్యాయం, పాలన అందుబాటులో ఉండేలా చేస్తుందన్నారు. తామం దరం కలిసికట్టుగా ఉంటూ పటిష్టమైన, సమైక్య ఆంధ్రప్రదేశ్ కోసం పని చేస్తూనే ఉంటామన్నారు. ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని సహకరించిన మంత్రివర్గానికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు హైకోర్టు బెంచ్ కర్నూలులో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈమేరకు ప్రక్రియ ప్రారంభమైందన్నారు.

కరవు, వలసల నుండి ఆలూరు నియోజకవర్గాన్ని కాపాడాలి

విశాలాంధ్ర - ఆలూరు / చిప్పగిరి : కరువు వలసల నుండి ఆలూరు నియోజకవర్గం కాపాడాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భూపేష్, ఆలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ అన్నారు. బుధ వారం నియోజకవర్గ కేంద్ర మైన ఆలూరు అంబేద్కర్ సర్కిల్ నందు అఖి లపక్ష పార్టీల ఆధ్వర్యంలో నియోజకవర్గ సమస్యలపై రాస్తారో కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ నియోజకవర్గ అభివృద్ధిపై ఎన్నికల సమయంలో నియోజక వర్గ ప్రజలకు కూటమి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆలూరు నియోజకవర్గం ప్రజలు సస్యశ్యామలంగా ఉండాలంటే వేద వతి ప్రాజెక్టు, నగర డోన రిజర్వాయర్ నిర్మా ణ పనులను తక్షణమే చేపట్టాలన్నారు. వేద వతి ప్రాజెక్టు నిర్మాణం కోసం బడ్జెట్ సమా వేశాల్లో 500 కోట్లు నిధులు కేటాయించి నిర్మాణం పూర్తి చేయా లన్నారు. అనంతరం ఆలూరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ కూడలి నందు కాంగ్రెస్ పార్టీ, సీపీఐ, సీపీఐ (ఎం), ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహిం చారు. వేదవతి ప్రాజెక్టును సార్వత్రిక ఎన్నికల హామీలలో భాగంగా రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలో కి వచ్చిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని, ప్రస్తుతం జరుగు తున్న బడ్జెట్ సమావేశాల్లో నియ్జెజకవర్గానికి మెండుచేయి చూపారాని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేదవతి ప్రాజెక్టును కూటమి ప్రభు త్వం ఆలూరు నియోజకవర్గంలోని రైతుల ను, ప్రజలను దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టును పూర్తి చేసి 8 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్లు నిర్మించి రైతులకు సాగు, త్రాగునీరు అందించి, ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు రూ.20 లక్షల నష్టపరిహారం చెల్లించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు తుంబలబీడు లక్ష్మన్న, ఈరన్న, బీయస్పీ నాయకులు రామలింగయ్య, సిపిఐ తాలూకా అధ్యక్షులు భూపేష్, మునిస్వామి, బాష, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు రాధాకృష్ణ, ఆస్పరి హనుమంతు, హలహర్వి కృష్ణ, హొలగుంద వెంకటేశ్వర్లు, వ్యవసాయ సంఘం నాయ కులు బాలకృష్ణ, కెపి నారాయణ స్వామి, కాంగ్రెస్ పార్టీ హొళగుంద మండల అధ్య క్షులు అమానుల్లా, చిప్పగిరి మండల అధ్య క్షులు దేగులపాడు మంజునాథ్, మ్నెలగవెళ్ళి రామాంజనేయులు, ఎస్సీ సెల్ తాలుకా మాజీ అధ్యక్షులు లింగంపల్లి రామాంజ నేయులు, ఈశ్వరయ్య, గూల్యం విజయ్ కుమార్, కరెంటు గోవిందు, చిప్పగిరి వినోద్ కుమార్, ఎమ్మార్పీఎస్ తాలుకా అధ్యక్షులు నాయకులు కత్తి రామా ంజ నేయులు, పత్తికొండ డివిజన్ అధ్యక్షులు గూల్యం యల్లప్ప, రైతులు పాల్గొన్నారు.

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆలూరు: ఆంధ్ర రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో బీసీ జాబితాలో వాల్మీకి బోయలను, ఎస్టీ జాబితాలో చేర్చి రిజర్వేషన్ కల్పించాలని ఎమ్మెల్యే విరుపాక్షి కోరారు. బుధవారం ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనంతపురం, కర్నూలులో ఉన్న ఎమ్మెల్యేలు, ఓ ఎంపీ కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తారని, ఈ రాష్ట్ర ప్రభుత్వం గతంలో జీవోను మూలన పడేసి ఎన్నికల అప్పుడే వాల్మీకులు ఓట్లు పండుకునేకి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ముఖ్య మంత్రి వాల్మీకులకు ఎస్టీ జాబితాలో చేరుస్తున్న హామీ ఇచ్చి, ఇప్పుడు దానిపై మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. బీసీల సమస్య పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా వాల్మీకీ బోయలు అందరూ కలిసి ఉద్యమానికి పూనుకో వడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలిపి 12 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. వాల్మీకీ బోయలను వెంటనే ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. మరకట్టు ఎల్లప్ప, ఈరన్న, అరికెర వీరేష్, మాజీ ఎంపిటిసి భాస్కర్, తిక్కస్వామి, పెట్రోల్ బంక్ కిషోర్, వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య



విశాలాంధ్ర - సి.బెళగల్: అప్పుల బాధ తాళలేక పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య చేసు కున్న సంఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని చింత మాను పల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ (60) అనే రైతు గత మూడేళ్ల నుండి వ్యవసాయం చేస్తూ ఉన్న వేసిన పంటలు దిగుబడి సరిగా రాలేదన్నారు. వచ్చిన కొద్దిపాటి దిగుబడికి గిట్టుబాటు ధర రాక దాదాపు రూ.8 లక్షల వరకు అప్పులు చేశాడు. ఆ అప్పులు ఎలా తీర్చాలో తెలియక దిగులుతో మంగళ వారం రాత్రి పొలంలో పురుగుల మందు సేవించి, పొలంలోనే మృతి చెందాడు. కుటుంబ యజ మాని వెంకటేష్ మృతి చెందడంతో ఆ కుటుం బంలో విషాదం నెలకొంది. మృతుడికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిమ్మారెడ్డి తెలిపారు.

మురుగునీరు నిలవకుండా చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: నగరంలోని మురుగు కాలువల్లో మురుగునీరు ప్రవాహానికి ఆటంకాలు ఉన్న ప్రదేశాలలో, ఆయా కాలువల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జోహరపురం, జమ్మిచెట్టు, రాధా, రేణుక నగర్, రిచ్మండ్ కాలనీ, వీకర్ సెక్షన్ కాలనీ, తదితర ప్రాంతాల్లో కమిషనర్ అధికారులతో కలిసి పర్యటించి, ఆయా కాలనీల స్థానికులతో మాట్లాడారు. స్థానికులు తెలిపిన సమస్యలను పరిష్కరిస్తామని కమిషనర్ తెలిపారు. పలు కాలనీల సమస్యల ప్రదేశాలను పరిశీలించారు. సరైన అనుసంధానం లేక మురుగునీరు బయటకు వెళ్లేందుకు ఆస్కారంలేని చోట్ల, అవసరమైన నిర్మాణాలను చేపట్టేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని కమిషనర్ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. మురుగుకాలువల్లో పూడికతీత పనులు మరింత వేగవంతంగా చేయాలని, మురుగునీరు సజావుగా ప్రవహించేందుకు ఆటంకం కలిగించే ప్రదేశాలను వెంటనే శుభ్రం చేయాలని కమిషనర్ ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి కె.విశ్వేశ్వర్ రెడ్డి, డీఈఈ గిరిరాజు, పట్టణ ప్రణాళిక సూపర్వైజర్ అంజాద్ బాష, ఏఈ ప్రవీణ్, శానిటేషన్ ఇంస్పెక్టర్ మల్లికార్జున, పాల్గొన్నారు.

పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర - కృష్ణగిరి: ఇల్లులేని పేదలకు ఇంటి స్థలా లను మంజూరు చేసి గృహాలు నిర్మిం చాలని సీపీఐ మండల సహాయ కార్యదర్శి, బొంతి రాళ్ల గ్రామ సర్పంచ్ జె.రవి మోహన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆలంకొండ గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి సుంకన్నకు సీపీఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి ఇంటి స్థలాలు మంజూరు చేసి గృహాలను నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ నాయకులు పుల్లయ్య మాధవకృష్ణ, సుంకన్న, చంద్ర ఆచారి, లక్ష్మన్న, రామాంజ నేయులు, మాదన్న, సుధాకర్, బజారి, రామాంజని ఉన్నారు.

పని వేళలు పెంపు తగదు - ఎస్టీయూ

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ప్రభుత్వ పాఠశాలలో పని వేళల్లో సమయాన్ని పెంచుతూ ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా నిర్వహించిన విధానాన్నే తక్షణమే విరమించుకోవాలని ఎస్టీయూ రాష్ట్ర అకాడమిక్ కమిటీ సభ్యులు, రాష్ట్ర కౌన్సిలర్ మహదేవప్ప,జిల్లా కార్యదర్శి గోపాల్‌లు కోరారు. ఎస్టీయూ ఆధ్వర్యంలో బుధవారం ఎస్టీయూ భవన్‌లో ఆదోని, కౌతల మండలాల ముఖ్య నాయకుల సమావేశం ఆదోని మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్ బాబు అధ్యక్షతన జరి గింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్టీయూ రాష్ట్ర అకా డమిక్ కమిటీ సభ్యులు, రాష్ట్ర కౌన్సిలర్ మహదేవప్ప, జిల్లా కార్య దర్శి గోపాల్ హాజరై ప్రసంగించారు. ఉదయం 9 నుంచి సాయ ంత్రం 5 గంటల వరకు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఆదోని మండల అధ్యక్షుడు చింతకుంట రామ కృష్ణ, ఆర్థిక కార్యదర్శి షేక్షావలి, కౌతాళం మండల నాయకులు ఆంజనేయులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, గురువారం 21, నవంబర్ 2024

హంద్రీనీవా నీటితో 68 చెరువులను నింపేందుకు చర్యలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : హంద్రీనీవా నీటితో 68 చెరువులను నింపేందుకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. విజయవాడలో ముఖ్యమంత్రి నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో చర్చించిన అంశాలపై వివిధ శాఖలు తీసుకున్న చర్యలపై కలెక్టర్ జిల్లా అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. 35 శాఖల అంశాలను సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. పలు అంశాల సమీక్షలో భాగంగా కలెక్టర్ హంద్రీనీవా నీటితో 68 చెరువులు నింపే కార్యక్రమం ప్రగతిని గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా కర్నూలు జిల్లాలో 42 చెరువులను నింపాల్సి ఉందని, 10 ట్యాంకులను నింపడం జరిగిందని, మరో 13 ట్యాంకులు నింపే ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు వివరించారు. చెరువుల నుండి నీటిని ఎందుకు వదలడం లేదని కలెక్టర్ ఆరా తీయగా, నిర్వహణ సిబ్బంది లేరని, ఇందుకోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. కలెక్టర్ వెంటనే జల వనరుల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ తో ఫోన్ లో మాట్లాడారు. పైప్ లైన్ల నిర్వహణ సిబ్బంది కోసం నిధులు విడుదల చేయాలని కలెక్టర్ స్పెషల్ సిఎస్ ను కోరారు. చెరువుల నుండి నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని, నిధులు మంజూరు చేసేంత వరకు ఆయా ప్రాంతాల్లో పంచాయతీ సెక్రెటరీ, వీఆర్వోల ఆధ్వర్యంలో పైప్ లైన్ల పర్యవేక్షణ, నిర్వహించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జల వనరుల శాఖ ఎస్ ఈని ఆదేశించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నీటితో నింపే కార్యక్రమం కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఓఅండ్ ఎం కింద చేపట్టాల్సిన పనులను త్వరితగతిన మొదలు పెట్టాలన్నారు.. పుచ్చకాయల మడలో వాటర్ పైప్ లైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థుల కోసం వర్చువల్ తరగతులను వెంటనే ప్రారంభించేం దుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఈఓ ను ఆదేశించారు. తొలుత పైలెట్ ప్రాజెక్టులో భాగంగా కొన్ని పాఠశాలల విద్యార్థులకు వర్చువల్ తరగ తులను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. వేగవంతంగా తరగతులను ప్రారంభించేలా ఈ అంశాన్ని పర్యవేక్షించాలని కలెక్టర్ అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణిని ఆదేశించారు. అపార్ ఐడి జనరేషన్ పై ప్రతి రోజు ఎంఈఓలు, హెడ్ మాస్టర్లతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించాలని కలెక్టర్ డీఈవోను ఆదేశించారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎస్సీ,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను త్వరితగతిన భర్తీ చేయాలని కలెక్టర్ సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. అనంతపురం జిల్లాలో మాదిరిగా కర్నూలు జిల్లాను కూడా హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా హార్టికల్చర్ అధికారిని ఆదేశించారు. పండ్ల తోటల విస్తరణను పెంచే విధంగా, ఆయిల్ పామ్ సాగు విస్తరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 1000 ఎకరాల్లో గడ్డి పెంపకానికి త్వరితగతిన రైతులను గుర్తించి, గడ్డి పెంపకానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా గొర్రెల యూనిట్ల మంజూరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు సంబంధించి గుర్తించిన 100 లోకేషన్లలో సోలార్ ప్లాంట్ లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నెడ్ క్యాప్ అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ, డ్వామా, వైద్య ఆరోగ్యం, ఆర్ డబ్ల్యు ఎస్, ఎక్సైజ్, మైన్స్ తదితర శాఖల కార్యక్రమాల అమలుపై కూడా కలెక్టర్ సమీక్షించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

హోంగార్డులకు శారీరక దారుఢ్యంపై ప్రత్యేక శిక్షణ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని ఎద్దుల పాపమ్మ జూనియర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడామైదానంలో బుధవారం పోలీస్ పేరేడ్ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. సంస్థాగత శిక్షణలో భాగంగా నంద్యాల జిల్లా హోంగార్డ్స్ ఇన్చార్జి, ఆర్.ఐ నాగభూషణం ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ సర్కిల్ పరిధిలోని హోంగార్డులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ క్రమశిక్షణలో భాగంగా ఆళ్లగడ్డ పోలీస్ సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న హోంగార్డులకు పెరేడ్ నిర్వహించడం జరిగిందన్నారు. హోంగార్డులకు శారీరక దారుఢ్యం పెంపొందించేందుకు తరచుగా పెరేడ్ శిక్షణ ఇవ్వటం జరుగుతుందని ఆయన తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలను నివారించేందుకు హోంగార్డులకు అవగాహన, ప్రత్యేక శిక్షణను ఇందులో భాగంగా ఇవ్వడం జరుగుతుందని వివరించారు. క్రమశిక్షణతో విధి నిర్వహణలో భాగంగా విధులు నిర్వహించాలని హోంగార్డులకు సూచించారు. ఈ శిక్షణలో ఆళ్లగడ్డ తాలూకా లోని హోంగార్డులు ఉన్నారు.

వనభోజన మహోత్సవంను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పత్తికొండ: ఈ నెల 23న కర్నూలులో జరిగే బీసీ శంఖారావ వనభోజన మహోత్సవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దిలేటి పిలుపునిచ్చారు. బుధవారం టీడీపీ కార్యాలయంలో టీడీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సత్రం రామకృష్ణుడుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలు సంఘటితం కావలసిన సమయం ఆసన్నమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీలు వనభోజన మహోత్సవంకు హాజరై విజయవంతం చేయా లన్నారు. ఈ మహోత్సవానికి జాతీయ, రాష్ట్ర స్థాయి బీసీ నాయకులు హాజరవు తున్నారన్నారు. బీసీల ఐక్యత బీసీల హక్కుల సాధన వంటి అంశాలపై ఈ మహో త్సవ కార్యక్రమంలో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు సురేంద్ర నాయుడు, వెంకట రాముడు, శ్రీనివాసులు గౌడ్, ఎరుకుల చెరువు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రైతుల వినతులపై ప్రత్యేక దృష్టి పెట్టండి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : గ్రామ సభలలో రైతుల నుంచి వచ్చిన వినతులపై ఆయా గ్రామాల వీఆర్వోలు ప్రత్యేక దృష్టి పెట్టాలని తహసీల్దార్ శ్రీనాథ్ ఆదేశించారు. బుధవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ శ్రీనాథ్ వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల నుంచి దాదాపు 1566 పైగా భూ సమస్యల పరిష్కారానికి వినతులు వచ్చాయన్నారు. వీఆర్వోలు తమ గ్రామాలలో వచ్చిన వినతులపై విచారణ ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఆర్ఐ శ్రీనివాసులు, ఆయా గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన నియోజకవర్గం ఇంచార్జ్

విశాలాంధ్ర - మంత్రాలయ : మంగళగిరి మంత్రి ఛాంబర్‌లో ఆరోగ్య కుటుంబ సంక్షేమం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ని మంత్రాలయం నియోజవర్గం టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి కలిశారు. మంత్రాలయం నియోజకవర్గంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించాలని, నాలుగు మండలాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య సంస్థల్లో గ్రామీణ ప్రజలకు 24 గంటలు వైద్యం అందుబాటులో ఉండే విధంగా హాస్పిటల్ స్టాఫ్‌ను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవయువ నాయకులు ఎన్.రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

విశిష్టమైన అనుభూతి.. తగ్గింపుపై దృష్టి సారిస్తాం

విశాలాంధ్ర- కర్నూలు సిటీ : భవిష్యత్తు వినియోగదారులను దృష్టిలో పెట్టుకుని డిజిటల్ ప్రపంచంలో విశిష్టమైన అనుభూతి పొందేలా ప్రత్యేక తగ్గింపులు అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వీఐ క్లస్టర్ బిజినెస్ హెడ్ ఆనంద్ దానీ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో సేవలు మరింత విస్తృత పరిచే దిశగా తమ నెట్వర్క్‌ను 900 ఎంహెచ్‌జెడ్ వినియోగం 2500గా పెంపుకు అనేది కీలక అడుగులు అన్నారు. తద్వారా మరింత మెరుగైన ఇండోర్ కవరేజ్, అత్యుత్తమ కాలింగ్, నెట్వర్క్ విఐ గిగా నెట్‌పై అత్యంత వేగమైన డేటా స్పీడ్‌లను వినియోగదారుల అనుభూతి చెందడానికి ఈ పెంపు ఎంతగానో ఉపయోగపడుతుంద న్నారు. నెలకు రూ.248తో వీఐ సినిమాలు, టీవీప్లస్, రూ 154తో సినిమాలు, టీవీ లైట్ ఉన్నాయ న్నారు. ఓటీపీ ప్లాట్ఫామ్లకు ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో వీఐ తమ బండ్లింగ్ ప్లాన్లను విస్తరిస్తోందని తెలిపారు. ప్రస్తుత మున్న వాటికి కొనసాగిస్తూనే, మరిన్ని భాగస్వాములను కుదుర్చుకుంటున్నట్లు ఆనంద్ దానీ స్పష్టం చేశారు.

యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు..

విశాలాంధ్ర - రుద్రవరం: వ్యవసాయ రైతులు సాగు చేస్తున్న పంటలలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి ప్రభావతమ్మ తెలిపారు. బుధవారం మండలంలోని నరసాపురం, ముత్తలూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో రైతులు సాగుచేసిన వివిధ పంటలను ఆమె పరిశీలించి రైతులు రబీలో సాగుచేసిన పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మినుము పంటలో ఎక్కడైనా పల్లాకు తెగులు మొక్కలు కనిపిస్తే పెరికి కాల్చి వేస్తే తెగులు ఉధృతి తగ్గుతుందని తెలిపారు. శనగ పంటలో వేరు కుళ్ళు తెగులు నివారణ కోసం హెక్సాకజోల్ లీటర్ నీటికి 2 చొప్పున పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు రాజు, పహిమా తబస్సుమ్, ఆళ్లగడ్డ వ్యవసాయ సబ్ డివిజన్ ఆత్మకూరు ప్రాజెక్టు అధికారి హరిబాబు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ రామకృష్ణ, విజయ రాణి పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: మద్రాస అరబిక్ కళాశాలలో చదివే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ముందు ఉంటామని ఆత్మకూరు పెద్ద మద్రాస మదీనా తుల్ ఉలుమ్ అధ్యక్షులు ఎంఏ రషీద్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని మద్రాస అరబిక్ కళాశాలలో విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ తరగతులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు ఎంఏ రషీద్ మాట్లాడుతూ చదువుతోపాటు టెక్నాలజీ నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఆరు నెలల పాటు కంప్యూటర్ శిక్షణ ఇచ్చి అర్హులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించడం జరుగుతుందని వివరించారు. ముఖ్యంగా అరబిక్ కళాశాలలో చదివే ప్రతి విద్యార్థికి అన్ని విధాలుగా మౌలిక సదుపాయాలు కల్పించి ప్రస్తుతం 8 కంప్యూటర్లు ఏర్పాటు చేసి ప్రతిరోజు కంప్యూటర్ ఫ్యాకల్టీ చేతుల మీదుగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముర్తుజా మౌలానా మద్రాస కమిటీ ఉపాధ్యక్షులు అబ్దుల్ వహాబ్ సెక్రెటరీ మస్తాన్ వల్లి సోఫీసా ఎన్. టి.హఫీజ్ సాహెబ్, మద్రాస ఉపాధ్యాయులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో గ్యాస్‌తోనే వండాలి : డీఈవో

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : జిల్లాలో మధ్యాహ్న భోజన పథకము నిర్వహణకు చాలా చోట్ల కట్టెలతో వంటకాలు వండుతున్నట్లు పిర్యాదులు అందుతున్నాయని, ఈ విషయముపై సంబదిత ఉప విద్యాధికారులు, మండల విద్యాధికారులు తనిఖీ చేసి మధ్యాహ్నం భోజనం నిర్వహించే గ్రూపులపై చర్యలు తీసుకోవాల న్నారు. నేటి నుండి జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నిర్వహణకు వంట గ్యాస్ మాత్రమే వినియోగించాలని, లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే మధ్యాహ్నం భోజనం నిర్వహించే గ్రూపులను రద్దు చేస్తామని జిల్లా విద్యా శాఖాధికారి హెచ్చరించారు. మధ్యాహ్న భోజనం నిర్వహణకు వంట గ్యాస్‌ను మాత్రమే వినియో గించాలని ఆదేశాలు అమల్లోకి వస్తాయని, లేనియెడల బాధ్యులపై చర్యలకు ఉపేక్షించేది లేదని తెలిపారు.

గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బుధవారం జిల్లా న్యాయ సేవ సదన్ నందు అంతర్జాతీయ బాలల దినోత్సవానికి అనే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి హాజరయ్యారు. బాలల దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం రోజు నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన వివిధ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న హై స్కూల్ 8, 9, 10వ తరగతి

విద్యార్థులకు జి.కబర్ధి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, ప్రజా వినియోగ సేవల కోసం శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు వెంకట హరినాథ్, చీఫ్ లీగల్ అయిడ్ డిఫేన్స్ కౌన్సెల్ ఎస్.మనోహర్, డిప్యూటీ డీఈవో హనుమంత రావులు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి ఏపీజే అబ్దుల్ కలాం హై స్కూల్ విద్యార్థి సాయి లిఖిత, ఇందిరా గాంధీ మునిసిపల్ హై స్కూల్ విద్యార్థులు ద్వితీయ బహుమతి సుహృతి, తృతీయ బహుమతి నిర్మల జ్యోతి ప్రోత్సాహక బహుమతులు, సర్టిఫికేట్లు అందుకున్నారు.

పరిశ్రమలను నెలకొల్పేందుకు అనువైన పరిస్థితులు, గిరిజనుల పాత్రపై సదస్సు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పరిశ్రమలను నెలకొల్పడానికి గల అనువైన పరిస్థితులు, గిరిజనులు పాత్ర పై సదస్సు నిర్వహించినట్లు కళాశాల డైరెక్టరు హేమంత్ తెలిపారు. నంద్యాల శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు బిర్సా ముండా వారసత్వాన్ని, గిరిజన సంస్కృతి పటిష్టతను చాటిచెప్పే జన్‌జాతీయ గౌరవ్‌వర్ష్‌కు సంబంధించి అందులో భాగంగా విద్యార్థులతో డిబేట్ పోటీలు నిర్వహించామని,విద్యార్థులను ప్రోత్సహించాలా అన్నదే చర్చనీయాంగా గిరిజన ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపన లేదా, విద్యార్థులు వేర్వేరు అంశాలపై ఈ-పోటీలు నిర్వహించడం

జరిగిందని డైరెక్టరు హేమంత్ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులు రెండు బృందాలు వేర్వేరుగా విభిన్నమైన, వినూత్న ఆలోచనలతో ముందుకు వచ్చారు. గిరిజనులు, పరిశ్రమల స్థాపన అనే అంశాన్ని మద్దతునిచ్చింది మరియు మరొక బృందం వాటిలో గల సమస్యలపై వారి వారి అభిప్రాయాలను తెలిపారు. పరిశ్రమలను నెలకొల్పడానికి గల అనువైన పరిస్థితులు మరియు వాటి అవసరం గిరిజనులు పాత్ర అనే అంశాలపై ఈ డిబేట్‌ను కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగం విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ హేమంత్ రెడ్డితో పాటు నోడల్ ఆఫీసరు ఇంతియాజ్ అహ్మద్, కామర్స్ అండ్ మేనేజ్మెంట్ అధ్యాపక బృందం, శ్రావణి కుమారి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రూ.50 లక్షలతో డ్రైనేజ్ పనులు

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలో రూ.50 లక్షల ఉపాధి నిధులతో మురికి కాలువల నిర్మాణపనులను టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు అన్సర్ బాష, నాలుగవ ఎంపిటిసి ఇంచార్జి జెట్టి నాగ రాజులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ పట్టణంలో డ్రైనేజ్ సమస్య తీర్చేందుకు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సహకారంతో రూ 50 లక్షలతో డ్రైనేజ్ నిర్మాణ పనులను చేపట్టామన్నారు. బీసీ బాలికల వసతి గృహం నుండి స్మశానం వరకు కాలువ నిర్మాణ పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కొలిమి హుసేన్ వలి, మౌళాళి, హనీఫ్, జల్సా గౌస్, జెట్టి సురేష్, ప్రసాద్, కుమార్, సాయి, రాజేంద్ర, టైలర్ ఖాదర్, రాజేష్, మాబుపీరా, బషీర్, తదితరులు పాల్గొన్నారు.

రంగారావు గోష్టి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన దిగువ అహోబిలంలో శ్రీ రంగారావు గోష్టి వారి ఆధ్వర్యంలో కార్తీక మాసంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భం గా అహోబిలం దేవస్థానం ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాలన్ స్వామి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అహోబిలంలో నృసింహ భక్తులకు 1008 మందికి అన్న ప్రసాద వితరణ జరిగింది. పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్లో 300 మందికి, ఆళ్లగడ్డలో రెండు అనాధ ఆశ్రమాలలో, స్ఫూర్తి మదర్ హోం నందు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రంగారావు తమ్ముడు పెనుమర్తి ప్రసాదరావు ధర్మపత్ని వాణి, రంగారావు గోష్టి సభ్యులైన ఆళ్లగడ్డ ఎలక్ట్రికల్ ఏడిఈ రవికాంత్ చౌదరి, ధర్మపత్ని హిమబిందు, ఉప్పల ప్రసాదు, మల్లె వీరచంద్ర, శేషు నాయక్, రామకృష్ణ పాల్గొన్నారు.

కోలుకోలేక వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలం లోని నేలంపాడు గ్రామానికి చెందిన గుర్రమ్మ (79) కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు పోలీసులు బుధవారం తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈ నెల 16న సాయంత్రం గుర్రమ్మ ఇంటి వద్ద కార్తీక దీపాలు వెలిగిస్తుండగా ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకొని తీవ్రంగా గాయపడింది. వెంటనే కుటుంబీకులు ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన చికిత్సకై కర్నూలుకు తరలించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక గుర్రమ్మ మృతి చెందినట్లు పోలీసులు వివరించారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

23న రెడ్ క్రాస్ ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - బనగానపల్లె : ఈనెల 23 శనివారం ఉదయం 9 గంటల నుండి బనగానపల్లె పెట్రోల్ బంకు సర్కిల్ నందు గల కాత్యాయని మెడికల్ అండ్ సర్జికల్ స్టోర్ ఆవరణమునందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బనగానపల్లె సబ్ బ్రాంచ్, శ్రీ కాత్యాయని మెడికల్ అండ్ సర్జికల్స్ సంయుక్త ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు ఉచిత వైద్య శిబిరము, రూ.650 విలువగల ఉచిత ఎంఎంఆర్ టీకా శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ శిబిరాన్ని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరరెడ్డి ప్రారంభి స్తారని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల వైస్ చైర్మన్ మారుతి కుమార్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ భాష, బనగానపల్లె సబ్ బ్రాంచ్ కన్వీనర్ సైఫుల్ల తెలిపారు. దస్తగిరి పర్ల, మారుతి కుమార్, ఉస్మాన్ భాష మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సహకారంతో విస్తృత సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.

అంకితభావంతో పని చేసిన వారికి గుర్తింపు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : కష్టపడి అంకిత భావంతో పని చేసిన వారికి టీడీపీ తగు గుర్తింపు ఇస్తుందని ఎపి మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మెన్ మౌలానా ముష్తాక్ అహ్మద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముస్తాక్ అహ్మద్ ను రాజంపేట ముస్లిం నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మౌలానా ముష్తాక్ అహ్మద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముస్లింలకు సముచిత స్థానాన్ని కల్పిస్తుందని, కష్టపడి అంకితభావంతో పనిచేసిన వారిని తెలుగుదేశం పార్టీ గుర్తిస్తుందనే దానికి నిదర్శనమే తానే అన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట టిడిపి నాయకులు అబూబకర్ మండెం, కరీం, కన్వీనర్ అష్రఫ్ ఖాన్, జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల కమిటీ చైర్మెన్ అబ్దుల్ వాహిద్ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి బ్రహ్మోత్సవం

విశాలాంధ్ర - అవుకు : అవుకు పట్టణంలోని అయ్యప్ప స్వామి భక్తులు స్వామి గ్రామోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మెట్టుపల్లి దారిలోని సుద్ద కొండపై ఉన్న అయ్యప్ప స్వామి ఆలయం వద్ద నుండి అరటి పిలకలతో అందంగా అలంకరించిన ట్రాక్టర్ పైన స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి పట్టణ పురవీధుల గుండా గ్రామోత్సవాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వాములు భక్తి పారవశ్యంతో స్వామి భక్తి గీతాలు పాడుతూ గ్రామసభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు వెంకటరమణ నాయక్, సుబ్బయ్య, అరుణ్ కుమార్ నాయక్, వెంకటేష్ గౌడ్, శీను, మణికంఠ భక్తులు పాల్గొన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, స్థానిక ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణంలోని స్థానిక అనంత డిగ్రీ కళాశాల నందు నవంబర్ 26న జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు కళాశాల కరెస్పాండెంట్ అనంత రామసుబ్బారెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం జాబ్ మేళాకు సంబంధించిన ఫ్లైయర్ ను ఆవిష్కరించారు. ఇంటర్వ్యూకు పాల్గొనే అభ్యర్థులు రెజ్యూమ్, ఆధార్ కార్డ్ జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజు ఫోటో, విద్యా అర్హత పత్రాలు తీసుకోని రావాలని తెలిపారు. దీనికి సంబంధించిన ఇతర వివరముల కొరకు 8790895790, 9701303790 నెంబర్లకు లేదా సంప్రదించాలని తెలిపారు.

వైభవంగా అయ్యప్ప స్వామి గ్రామత్సవం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : కోవెలకుంట్ల పట్టణంలో బుధవారం అయ్యప్ప స్వామి గ్రామ ఉత్సవ కార్యక్రమం కన్నుల పండగలా జరిగింది. పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉదయం అయ్యప్ప స్వాములు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుస్వాములు మురళీకృష్ణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం నాగేశ్వర్ రెడ్డి తోపాటు అయ్యప్ప స్వాములు స్వామివారికి ఉదయం వీలకే పూజ నిర్వహించారు. సాయంత్రం కలశ పూజ నిర్వహించి అనంతరం అయ్యప్ప స్వామి వారిని ప్రత్యేక రథంలో డప్పు వైద్యాల, నృత్య ప్రదర్శన చేశారు. పట్టణంలో స్వామివారిని పురవీధుల గుండా ఆర్టీసీ బస్టాండ్, ముదిగేడి సర్కిల్, బనగానపల్లె సర్కిల్ వీధుల గుండా అయ్యప్ప స్వామి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.

అముకతాడులో నూతన దేవాలయం ప్రారంభం

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: మండల పరిధిలోని అమకతాడు గ్రామం లో నూతనంగా నిర్మిం చిన ఆంజనేయస్వామి దేవాలయం కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు బుధవారం ప్రారంభించారు. నూతనంగా నిర్మించిన దేవాలయం ప్రారంభోత్సవం సందర్భంగా గ్రామంలో ఉదయం 10:30 గంటల్లోపు సుంకులమ్మ, వీరబ్రహ్మేంద్ర స్వామి ముందు, సత్యనారాయణ స్వామి కట్ట దగ్గర, ఆంజనేయస్వామి గుడి ముందు ధ్వజస్తంభ ప్రతిష్టను ఏర్పాటు చేశారు. బొడ్రాయి ప్రతిష్ట, బైపాస్ రోడ్‌లో అభయఆంజనేయస్వామి విగ్రహం, వాల్మీకి విగ్రహం ప్రతిష్టలను వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రతిష్టించారు. గ్రామంలో

పుట్టింటి ఆడబిడ్డలు బందు మిత్రులు, భక్తులు వేల సంఖ్యలో వచ్చారు గ్రామ పురివీధుల గుండా దుకాణాలతో నిండి పోయింది ప్రజలు రాకపోకలు వీధులు కిక్కిరిసి పోయాయి. గ్రామమంతా పండుగ వాతా వరణం నెలకొంది.

మాజీ ఎమ్మెల్యే గుడిలో ప్రత్యేక పూజలు : పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి నూతనంగా నిర్మించిన ఆలయానికి వచ్చి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈమె వెంట మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, గ్రామసర్పంచ్ విశ్వేశ్వరమ్మ, మాజీ ఎమ్పీటీసీ మధుసూధన్ నాయుడు, బాలమిన్నెల, శేఖర్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, వైసీపీ కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

శబరిమల అయ్యప్ప స్వామి దర్శించుకున్న సైకిల్ యాత్ర బృందం



విశాలాంధ్ర - ఆదోని : ఆదోని నుండి శబరిమలకు మహా సైకిల్ యాత్రగా ఈనెల 10వ తారీఖున బయలుదేరిన రమేష్ రెడ్డి గురుస్వామి, కుని వినయ్ కు శబరిమల అయ్యప్ప దర్శనభాగ్యం బుధవారం సాయంత్రం కలిగినట్లు తెలియజేశారు. రమేష్ రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ 18వ పడి పూర్తి చేసు కొని, ఆదోని నుండి శబరిమలకు వరుసగా ఐదవ సంవత్సరం మహా సైకిల్ యాత్రగా బయలుదేరి శ్రీ ధర్మశాస్త్ర దర్శనభాగ్యం చేసు కున్నట్లు తెలిపారు. సైకిల్ యాత్ర అనుభూతుల గురించి తెలుపుతూ గుత్తి హైవే రోడ్డు నుండి అనంతపురం మీదుగా కొనసాగుతూ సుదీర్ఘ యాత్ర ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాన్ని చేరుకుని శబరిగిరి అయ్యప్ప స్వామి సన్నిధికి 11 రోజులకుగాను, 900 కిలోమీటర్ల రోడ్డు మార్గంలో ప్రయాణం చేసి అనంతరం సత్రం నుండి పులుమేడు అడవి మార్గం ద్వారా స్వామి వారి సన్నిధికి చేరుకుని దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. మార్గమధ్యంలో తెలంగాణ నుండి మహా పాదయాత్ర బృందాలు, ఆదోని ఎస్‌కెడి కాలనీ నుండి శ్రీనివాస ఆచారి మహా పాద యాత్ర బృందాన్ని కలిసి అన్నదానం సేకరించి, ప్రసాద్, సోము గురుస్వామి బృందాలను కలుసుకొని, స్వామి వారి దర్శనం చేసుకున్నారు.

ప్రతి ఒకరు మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : గ్రామాలలోని ప్రజలు ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకొని వాతావరణ కాలుష్యాన్ని నివారించాలని ఇన్చార్జి ఎంపీడీవో నూర్జహాన్ ప్రజలకు సూచించారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవంను పురస్కరించుకొని బుధవారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయం నుండి విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఎంపీడీవో నూర్జహాన్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన చేయడం ద్వారా అంటూ రోగాలు ప్రభలే ప్రమాదం ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ



నాగేంద్ర,వెలుగు ఏపీఎం అంబమ్మ, పంచాయితీ కార్యదర్శి తిప్పన్న, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ రాఘవేంద్ర, సచివాలయ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పత్తి సాగు రైతన్నలకు సిరుల పంట

విశాలాంధ్ర - కల్లూరు: అధిక సాంద్రత ప్రత్తి సాగు రైతులకు ఎంతో లాభదాయకమైనదని, తమ సంస్థ తరుపున దాదాపు 500 ఎకరాలలో అపార్డ్, ఆర్డీవ్ అనే స్వచ్ఛంద సంస్థల ద్వారా కర్నూలు జిల్లాలో హై డెన్సిటీ పత్తి విత్తనాలను 50 శాతం సబ్సిడీ ద్వారా పంపిణీ చేసి పం డించడం జరిగిందని రిలయన్స్ ఫౌండేషన్ డీపీఎం కుమార స్వామి రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని ఎ.గోకులపాడు గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ అపార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ, కర్నూలు ఏర్పాటు చేసిన రైతు క్షేత్ర

దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్య క్రమంలో గ్రామ రైతులతో పాటు వివిధ మండలాల నుండి వచ్చిన రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అపార్డ్ సంస్థ అధ్యక్షులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ నూజివీడు, రాశి కంపెనీ లకు సంబంధించిన విత్తనాలను పంపిణీ చేశామని తెలిపారు. రైతులు ఐపీఎం, ఐఎన్ఎం పద్ధతులు పాటించేలా చేశామన్నారు. బొజ్జా దశరథరామి రెడ్డి, రిలయన్స్ ఫౌండేషన్ జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ సర్వేశ్వర రెడ్డి పాల్గొన్నారు.